క్లుప్తంగా

విద్యతో పాటు ఆటా పాటా ముఖ్యమే

అట్లూరు : విద్యార్థులకు విద్యతో పాటు ఆటా పాటా ముఖ్యమే అని స్థానిక ఎంపీడీఓ ఉప్పుటూరు భాస్కర్‌బాబు తెలిపారు. గ్రంథాలయ వేసవి శిక్షణలో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన తదితర ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఆయన గురువారం బహుమతులను ప్రధానం చేసి మాట్లాడారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు ఆటలకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. అలాగే గ్రంథాలయ వేసవి శిక్షణ తరగతులు విద్యార్థులకు వరం లాంటిదన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వేసవి శిక్షణలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఖాదర్‌వలి, గ్రంథాలయ అధికారి సుధాకర్‌బాబు పాఠకులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ప్రతిభా అవార్డులు

ప్రొద్దుటూరు కల్చరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డులు -2025కు స్థానిక సూపర్ బజార్ రోడ్డులోని శ్రీవిద్య జూనియర్ కాలేజీ విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కేవీఓ రమణరావు తెలిపారు. ఎంపీసీలో 1000కి 991 మార్కులు సాధించిన వై.గీతాంజలి, బైపీసీలో 1000కి 990 మార్కులు సాధించిన ఎస్.సఫియాలు ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారని ఆయన వివరించారు. వీరికి త్వరలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రతిభా అవార్డు, గోల్డ్‌మెడల్, క్యాష్ ప్రైజ్ అందజేస్తారని తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ప్రతిభా అవార్డులకు ఎంపికైన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్‌తోపాటు డైరెక్టర్లు ఎస్.శ్రీకాంత్ కుమార్‌రెడ్డి, ఎం.రామమోహన్, దస్తగిరి, అధ్యాపకులు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

10 నుండి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రొద్దుటూరు కల్చరల్ : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి ఉద్యోగ పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు జేవీవీ రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సునీత తెలిపారు. స్థానిక జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో గురువారం ఉచిత శిక్షణకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ హైకోర్టు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆర్‌ఆర్‌బీ గ్రూప్‌డీ, ఎన్‌టీపీసీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన టీచింగ్ ఫ్యాకల్టీతో రోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. కోచింగ్‌లో చేరదలచిన వారు 9705333305 నంబర్‌కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేవీవీ ఉపాధ్యక్షుడు వేంపల్లి రాజశేఖర్, అనంతకృష్ణ, అంజిరెడ్డి, గాయత్రి, హరికేశవ్, భువన్, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

అలయ అభివృద్ధికి కృషి

బద్వేలు అర్బన్ : నెల్లూరు రోడ్డులోని కొండా వధూతాశ్రమం గోవిందయ్య మఠం ఆవరణలోని వేంకటేశ్వరస్వామి ఆలయం అభివృద్ధిలో ఆలయ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన కృషి అభినందనీయమని బద్వేలు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.శేఖర్‌రావు తెపారు. గురవారం స్థానిక ఆలయ ఆవరణలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ దంపతులను ట్రస్ట్ సభ్యులు, భగవద్గీత భక్తబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో దాతల సహకారంతో ఆర్చీలు నిర్మించడంలోను, ఆలయ మాడవీధులలో సిమెంటు రోడ్లు వేయించడంలోను, ధ్యాన మందిరం ఏర్పాటు చేయించడంలోను వెంకటరామిరెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈవో రామసుబ్బయ్య, దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి రామలింగారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు రమేష్ శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈద్గా ప్రహరీ ప్రారంభం

పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీలోని ఈద్గా ప్రహరీకి గురువారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ప్రారంభం చేశారు. రంగసముద్రం పంచాయతీలో ఉన్న షాదీఖానా, ఈద్గా స్థలానికి చాలా ఏండ్లుగా ప్రహరీ లేదు. ప్రహరీ అవసరాన్ని ముస్లింలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుక పోవడంతో ఆయన జిల్లా ప్రచారవిభాగం అధ్యక్షులు రాజీవ్‌బాషాతో చర్చించి, ప్రహరీ నిర్మించాలని సూచించారు. ఎంపీ అవినాష్‌రెడ్డి సహకారంతో పంచాయతీ నిధులతో రాజీవ్‌బాషా ప్రహరీ నిర్మించారు. రూ.11 లక్షలతో ఈ ప్రహరీ నిర్మాణం పూర్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ సీఎం బాషా, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ రాళ్లపల్లె నరసింహులు, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మైనారిటీ సంస్థ అధ్యక్షుడు మస్తాన్, విద్యార్థి విభాగ జిల్లా ఉపాధ్యక్షుడు సాయినారాయణరెడ్డి, పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీబీఐటీని పరిశీలించిన ఆర్డీఓ, డీఎస్పీ

చాపాడు : నిక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ)కాలేజీని బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ గురువారం పరిశీలించారు. త్వరలో డీఎస్సీ పరీక్షలు జరగనుండడంతో పరీక్షా కేంద్రం ఏర్పాట్లను వారు పరిశీలించారు. బందోబస్తు వంటి అంశాలపై ఆర్డీఓ, డీఎస్పీ ఆరాదీశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి


ప్రొద్దుటూరు : పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్ మల్లికార్జున, అధికారులు

ప్రొద్దుటూరు : ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. మండలంలోని గోపవరం వద్ద ఉన్న పశువైద్య కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఒక చెట్టు – తల్లికి అంకితం కార్యక్రమంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ అధికారి డాక్టర్ ఇందిర, అధ్యాపకులు దిలీప్, సాయికృష్ణ, రాజేష్, వివేక్, తమ్మిరాజు, కరుణ, శ్రీవాణి, సుప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీలో..

స్థానిక వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.జయరామిరెడ్డి మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాదు అవి పెరిగి పెద్దవి అయ్యే వరకు సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీఎస్ ఆచార్య డాక్టర్ కేవీ రమణయ్య, ఆచార్య జి.జయచంద్రారెడ్డి, ఆచార్య డాక్టర్ సి.నాగరాజు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ఎంవీ సౌజన్య, డాక్టర్ ఎస్.షఫివుల్లా బాషా, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం స్థానిక గాంధీ పార్కులో 150 మొక్కలను నాటారు. కమిషనర్ మాట్లాడుతూ హరిత ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. భావితరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించాలన్నారు. అనంతరం పర్యావరణాన్ని కాపాడుతామని మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ ఎస్.నూర్‌బాషా, అసిస్టెంట్ ఇంజనీర్లు దిల్షాద్, సురేంద్రనాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్దశెట్టిపల్లెలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్స్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం స్థానిక రాజీవ్ గాంధీ సర్కిల్ నుండి విజయకుమార్ సర్కిల్ వరకు ఫార్మసీ, నర్సింగ్, ఫిజియోథెరపీ విద్యార్థులు ప్రకృతిని ప్రేమిద్దాం – జలవనరులను కాపాడుదాం, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతిని ప్రేమించాలని, కాలుష్య రహిత సమాజం కోసం మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మనీషా, జ్యోతి, చరిత, శిరీష, సంధ్యారాణి పాల్గొన్నారు.

పచ్చని చెట్లే ప్రగతికి సోపానం

ప్రొద్దుటూరు రూరల్ : పచ్చని చెట్లే ప్రగతికి సోపానం అని ఎంపీడీఓ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోపవరం గ్రామ సమీపంలో ఉన్న పశువైద్య కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 500 మొక్కలను నాటించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీఓ తెలిపారు. కాకిరేణిపల్లె రహదారికి ఇరువైపులా ఉపాధి హామీ పథకం ఏపీఓ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. సోములవారిపల్లె గ్రామ పంచాయతీ సచివాలయ ఆవరణలో, కానపల్లె గ్రామంలోని సచివాలయ ఆవరణలో, స్వచ్ఛభారత్ ఎమ్మార్సీ వై.శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో కార్యదర్శులు రామకృష్ణ, రామమోహన్‌రెడ్డి, ఉపాధి కూలీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడండి

రాజుపాళెం : ప్రతిఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని డిప్యూటీ తహసీల్దార్ మనోహర్ రెడ్డి, ఎంఈఓ రామస్వామి రెడ్డిలు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని పర్లపాడు గ్రామంలో 8600 మొక్కలను ఆయా గ్రామస్తులకు బీరం చలపతి రెడ్డి, బీరం వెంకటేశ్వర రెడ్డిలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చలపతి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ వాటి విలువ దాదాపు రూ.5 లక్షలకు పైమాటే అని, మొక్కలను తీసుకెళ్లిన వారంతా జాగ్రత్తగా కాపాడి పెంచాలని కోరారు. తమ్ముడు శ్రీకాంత్ రెడ్డి జర్మనీలో ఉన్నాడని ఆయన స్ఫూర్తితోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వలి, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

మొక్కలు పెంచడం బాధ్యతగా భావించాలి

బద్వేలు అర్బన్ : మానవాళి మనుగడలో చెట్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఇలాంటి పరిస్థితులలో ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం బాధ్యతగా భావించాలని సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి.ముఖేష్‌కుమార్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా గురువారం మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో అటవీశాఖ సిబ్బంది, బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో సంభవిస్తున్న అనేక రకాల మార్పులకు ముఖ్య కారణం చెట్లు అంతరించి పోతుండమేనని ఇటీవల కాలంలో అధ్యయనాలు తెలుపుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌ఎస్‌వో ఖాజావలి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డివియస్‌ఆర్ కృష్ణ, ఎఫ్‌బీవోలు, ఏబీవోలు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో ఎ.చంద్రమోహన్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కల్గించే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలని కోరారు. ప్రకృతిని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : ఫారెస్ట్ రేంజర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని భాగ్యలక్ష్మీ పబ్లిక్ స్కూలు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాగేంద్రప్రసాద్, మాజీ సైనికులు రాముడు, తిరుపతయ్య, వసంతరాయలు, నాయకులు రంతు, భైరవప్రసాద్, ఇమాంహుసేన్, సీతా వెంకటసుబ్బయ్య, ఆసుపత్రి వైద్యులు కార్తీక్, స్వాతి, దివ్య, క్రాంతి, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో చెట్టు ఉండాలి

బ్రహ్మంగారిమఠం : ప్రతి ఇంట్లో చెట్టు ఉండేలా చూడాలని మండల పరిషత్ అధ్యక్షుడు సి.వీరనారాయణరెడ్డి పిలుపు నిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మల్లేపల్లె, సోమిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీల్లో గురువారం మొక్కలు నాటారు. అనంతరం మొక్కలు నాటుతామని ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ చెట్టు ఉంటే మనుగడ మెరుగు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఏపీఓ కృష్ణా, చెన్నుపల్లె సుబ్బారెడ్డి, చిలమల నారాయణయాదవ్, శేగినేని పోతులూరయ్య, ఎస్సార్ శ్రీనివాసులరెడ్డి, సాంబశివారెడ్డి, పూజా శివ, గంగరాజు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి

మైదుకూరు : పర్యావరణ కోసం విరివిగా మొక్కలను నాటాలని మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, కమిషనర్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ ఆవరణలో మొక్కలను నాటారు.

పర్యావరణ సమతుల్యత ప్రతి ఒక్కరి బాధ్యత

చాపాడు : మొక్కలు నాటడం వలన పర్యావరణ సమతుల్యత కాపాడవచ్చని మండల అభివృద్ధి అధికారి వీరకిషోర్ అన్నారు. మండలంలోని అన్నవరం, లక్ష్మీపేట గ్రామాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు.


బద్వేలు : మొక్కలు నాటుతున్న ఆర్డీవో చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్


పోరుమామిళ్ల : మొక్క నాటుతున్న సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి


ప్రొద్దుటూరు : మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి


ప్రొద్దుటూరు : పశువైద్య కళాశాలలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసప్రసాద్


ప్రొద్దుటూరు : వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి


ప్రొద్దుటూరు : పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కళాశాల అధ్యాపకులు


రాజుపాళెం: పర్లపాడులో మొక్కలను పంపిణీ చేస్తున్న డీటీ, చలపతిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి


బద్వేలు : కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న జడ్జి పద్మశ్రీ, జడ్జి ముఖేష్‌కుమార్

వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది

నారాయణరెడ్డికి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

ఖాజీపేట : పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త రెడ్యం నారాయణ రెడ్డి మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ అంజాద్ బాషా, కడప మేయర్ సురేష్‌బాబు గురువారం సందర్శించారు. ఆత్మహత్యకు గల కారణాలను మృతుడి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిసి నారాయణ రెడ్డి మృతి సంఘటనపై ఫిర్యాదు చేశారు. అక్రమ కేసులు పెట్టి, వేధింపులకు గురిచేసిన సీఐ మోహన్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం దుంపలగట్టుకు చేరుకుని నారాయణరెడ్డి మృతదేహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. నారాయణ రెడ్డి భార్య సుభాషిణి, ఇద్దరు చిన్నపిల్లలను, కుటుంబసభ్యులను ఓదార్చారు. కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని, నారాయణరెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా తాము పోరాడతామని హామీ ఇచ్చారు. ఆపై గ్రామంలో శోకసంద్రాల మధ్య నారాయణరెడ్డి మృత దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో పీపీ.రాఘవరెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, డీఎల్.శ్రీనివాసులురెడ్డి, రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.


కడపలోని ఎస్పీ కార్యాలయానికి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా నేతలు

బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలతో జరుపుకోవాలి

ప్రొద్దుటూరు క్రైం : బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు శాంతి సామరస్యాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రొద్దుటూరు డీఎస్పీ భావన తెలిపారు. గురువారం సాయంత్రం డీఎస్పీ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పండుగ సందర్భంగా వివాదాలకు తావు తీసే ఎలాంటి చర్యలకు పాల్పడకూడదని, గోవులు, లేగ దూడల వధకు పాల్పడకూడదని సూచించారు. మాంస వ్యర్థాలను రోడ్లపై, వీధుల్లో వేయకుండా ఊరికి దూరంగా పారవేయాలని, పారిశుధ్యాన్ని పాటించాలని తెలిపారు. ఎలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు, ప్రసంగాలు చేయరాదని, సోషల్ మీడియాలో ఎలాంటి అభ్యంతరకర పోస్టులు పెట్టరాదని పేర్కొన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆవుల అక్రమ రవాణా నిరోధించుటకు చెక్ పోస్టులు, శాంతి భద్రతలు పర్యవేక్షణకు ప్రొద్దుటూరు ప్రాంతంలో పికెట్లు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. సూచనలను పాటించి శాంతి భద్రతల నిర్వహణలో సహకరిస్తూ పండుగను శాంతి, సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.


ప్రొద్దుటూరు డీఎస్పీ భావన


మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రమోహన్

మతసామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేయాలి

బద్వేలు అర్బన్ : మతసామరస్యాన్ని కాపాడేందుకు మతపెద్దలు, శాంతి కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆర్డీవో ఎ.చంద్రమోహన్ తెలిపారు. బక్రీదు పండుగ సందర్భంగా గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వివిధ మతపెద్దలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు, మతపెద్దలు అధికారులకు సహకరించాలన్నారు. నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఏవైనా సంఘటనలు జరిగిన వెంటనే సంబంధిత అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్రప్రసాద్, బద్వేలు, గోపవరం తహసీల్దార్లు ఉదయభాస్కర్‌రాజు, త్రిభువన్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, రూరల్ సీఐ నాగభూషణ్, పశుసంవర్ధక శాఖ ఏడీ నాగభూషణం, అర్బన్ ఎస్‌ఐ సత్యనారాయణ, మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానాభివృద్ధి


బహుమతులతో వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులు

ప్రొద్దుటూరు : రోజూ పుస్తక పఠనం చేయడం ద్వారా విజ్ఞానాభివృద్ధి చెందుతుందని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డీకే చదువుల బాబు తెలిపారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఉన్న పుట్టపర్తి నారాయణాచార్యులు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గురువారం వేసవి విజ్ఞాన శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కాలాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. చాపాడు ఎంఈఓ వంశీకృష్ణ మాట్లాడుతూ మంచి చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరాలని తెలిపారు. తాళ్లమాపురం రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పుట్టిన రోజుకు, పెళ్లి రోజుకు ఒక మొక్క నాటి వాటిని పరిరక్షించి భావితరాలకు కాలుష్య రహిత ప్రకృతిని అందించాలన్నారు. వాట్సాప్ ద్వారా డీఎస్పీ భావన విద్యార్థులను ప్రోత్సహిస్తూ సందేశాన్ని పంపినట్లు గ్రంథాలయ అధికారిణి తిరుపతమ్మ తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరంలో వివిధ అంశాలను బోధించిన ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రచయిత జింకా సుబ్రహ్మణ్యం, రిటైర్డు ఉపాధ్యాయుడు చాడా మునిశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు గజ్జల వెంకటేశ్వరరెడ్డి, ఆర్‌సీపీఈ గ్రంథాలయాధికారి గంగాధర్ రెడ్డి, ఆర్టీపీపీ ఇంజనీర్ ప్రభాకర్‌రెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట వేడుకలు


పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

గోపవరం : మండలంలోని టి.సండ్రపల్లెలోని రామచంద్రస్వామి ఆలయంలో సీతమ్మ వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రవిచంద్రారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడె వేణుగోపాలరెడ్డి, సర్పంచ్ సరిత, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాచాయపేటలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆదూరి శివారెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి

రాజుపాళెం : రైతులు పంటలకు తక్కువ పెట్టుబడి పెట్టి అధిక దిగుబడి సాధించాలని వనిపెంట కేవీకే అధిపతి, శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ, ఊటుకూరు కేవీకే శాస్త్రవేత్త భాగవత ప్రియ అన్నారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నజొన్నవరం, రాజుపాళెం, టంగుటూరు, అయ్యవారిపల్లె, వెంగలాయపల్లె, తొండలదిన్నె, ఏరువపాళెం గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా జీవ రసాయనిక ఎరువులను ఏవిధంగా వినియోగించాలో వివరించారు. జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ తరఫున డాక్టర్ సుబ్బరాయుడు, డాక్టర్ శ్యాంప్రసాద్, డాక్టర్ ఉమాకాంత్‌లు మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న, కొర్ర పంటల్లో యాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు. ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పృథ్వీధర్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో అధిక పాల ఉత్పత్తి, పోషణ, వ్యాధి నిరోధక టీకాలు తదితర వాటి గురించి తెలియజేశారు. కేవీకే శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ పసుపు పంటలో సమగ్ర పోషక యాజమాన్యం గురించి తెలిపారు. మండల వ్యవసాయాధికారి శివరామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ రైతులకు వచ్చే సబ్సిడీలు, పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆత్మా బీటీఎం చంద్రశేఖర్, ఆయా గ్రామాల వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.


రాజుపాళెంలో మాట్లాడుతున్న వనిపెంట కేవీకే అధిపతి, శాస్త్రవేత్త డాక్టర్ బాలకృష్ణ

శానిటేషన్ వర్కర్ల ధర్నా


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

ప్రొద్దుటూరు క్రైం : నాలుగు నెలలుగా తమకు వేతనాలు చెల్లించలేదని శానిటేషన్ వర్కర్లు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రాఘవ మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్లకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయన్నారు. వారికి తక్కువ వేతనం ఇస్తూ వెట్టి చాకిరి చేయించుకోవడమే గాక ఆ వేతనాన్ని కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. కనీస వేతనం రూ. 16 వేలు ఇవ్వాలని ప్రభుత్వం జీఓ ఇచ్చినా కాంట్రాక్టర్ ఇవ్వడం లేదన్నారు. కొందరికి ఏళ్ల తరబడి ఈఎస్ఐ, పీఎఫ్ జమ చేయలేదని తెలిపారు. శానిటేషన్ వర్కర్ల సమస్యలు పరిష్కరించుకుంటే పనులు మానేసి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి కళావతి, అధ్యక్షురాలు రత్నమ్మ, కార్యదర్శి గంగాధర్, కమిటీ సభ్యులు రాణి, రామేశ్వరం లక్ష్మీచెన్నమ్మ, మార్తమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.